01ATP24.qxd:01ATP24.qxd 25/08/22 11:54 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 25 ఆగస్టు 2022 పేజీలు : 04

భూ కుట్ర భగ్నం

- కోట్లు విలువ చేసే భూమిని కాజేసేందుకు కుట్ర
- నకిలీ ఆధార్‌కార్డులు సృష్టించి 14.96 ఎకరాల భూమిని మరొకరికి విక్రయం
- రిజిస్టర్ చేయించిన పాత్రికేయులు
- రిమాండ్‌కు పంపిన పోలీసులు
- రెడ్డిపల్లి జైలుకు పాత్రికేయులు
- జిల్లా ఎస్పీ పక్కీరప్ప

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప నేతృత్వంలో అనంతపురం పోలీసులు చాకచక్యంగా స్పందించారు. సమాజంలో మార్గదర్శకంగా నిలవాల్సిన పాత్రికేయ వృత్తిలో కొందరు భూ కబ్జాలకు పాల్పడ్డారు. కోట్లు విలువ చేసే భూమిని కాజేసేందుకు కుట్ర చేశారు. నకిలీ ఆధార్‌కార్డు సృష్టించి 14.96 ఎకరాల భూమిని మరొకరికి విక్రయించి రిజిస్ట్రార్ కూడా చేయించారు. ఈ అక్రమ వ్యాపారం నడిపేందుకు 14 కోట్లు లీల్ కుదుర్చుకున్నట్లు ఇప్పటికే 75 లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధిత కుటుంబాలు స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పక్కీరప్పకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బహిర్గతమైంది. అనంతపురం డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు నేతృత్వంలో నగర పోలీసులు ప్రత్యేక విచారణచేశారు. సిసి పుటేజీ, నగదు లావాదేవీలకు సంబంధించి పూర్తి ఆధారాలు సేకరించి అనంతపురం నగరంలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే కొందరు విలేకర్లను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరిపి కొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. అంపగాని శ్రీనివాసులు ఒక పక్షపత్రిక ప్రతినిధితో పాటు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన హనుమంతు, వేణుగోపాల్, రమేష్, డ్రైవర్ రామ్మోహన్‌రెడ్డిని మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలియవచ్చింది. బుధవారం వీరిని 4వ పట్టణ పోలీసులు కోర్టుకు హాజరు పరిచినట్లు వారికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ రెడ్డిపల్లి జైలుకు తరలించినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ సంఘటన పోలీసు అధికారులు అధికారికంగా ప్రకటించలేదు. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. అనంతపురం నగరానికి చెందిన కొందరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆధార్‌కార్డులు మార్చి రిటైర్డ్ ఉపాధ్యాయునికి చెందిన 20 కోట్ల విలువగలిగిన భూమిని మరొకరికి అమ్మినట్లు తెలిసింది. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లికి చెందిన వెంకటసుబ్బయ్య అనే రిటైర్డ్ టీచర్‌కు కొత్త ఆధార్‌కార్డు వచ్చింది. కొత్త ఆధార్ కార్డు రావడంతో అనుమానం వచ్చి వెంకట సుబ్బయ్య, అనంతపురం రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి తన భూమికి సంబంధించిన రికార్డులను చూశారు. తన పేరుగల వ్యక్తి తనకు చెందిన 14.96 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ నెల 7వ తేదిన భూ యజమాని వెంకట సుబ్బయ్య కుమారుడు నందకిశోర్ ఈ నెల 7వ తేదిన స్పందన కార్యక్రమంలో జిల్లాఎస్పీకి ఫిర్యాదు చేశారు. రాచానపల్లి సర్వే నెంబర్ 127లో 14.96 ఎకరాలభూమి ఉందని, ఆభూమికి సంబంధించి రిజిస్ట్రేషన్లు వేరేవారికి చేసినట్లు అనుమానం ఉందని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఎస్పీ పక్కీరప్పను కోరారు. ఈ కేసును అనంతపురం డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులకు అప్పగించడంతో పోలీసు బృందాల ద్వారా లోతుగా విచారణ చేయగా అసలు బాగోతం వెలుగులోకి వచ్చింది. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి సర్వే నెంబర్ 127లో 14.96 ఎకరాల భూమి రిటైర్డ్ టీచర్ వెంకట సుబ్బయ్యది. ఈయన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నారు. వెంకట సుబ్బయ్య ఆధార్‌లో అతని ఫోటోకు బదులు పాతూరుకు చెందిన వడ్డే రాముడు ఫోటోను మార్పింగ్ చేసి చిరునామా కూడా మార్చి వేసి ఈ నెల 1వ తేదిన అనంతపురం రిజిస్ట్రార్ కార్యాలయంలో వేరేవారు రిజిస్ట్రేషన్ చేశారు. వెంకట సుబ్బయ్యకు చెందిన భూమిని అంపగాని శ్రీనివాసులు (ఓ పక్షపత్రిక ప్రతినిధి) సమీప బంధువు సత్యమయ్య పేరుతో బోగస్ రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిసింది. ఆ స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి దేవేందర్‌రెడ్డికి ఎకరా కోటిరూపాయలతో అమ్మినట్లు అందులో అడ్వాన్స్ కింద దేవేందర్‌రెడ్డి నుంచి 1.5 కోట్లు ముతా సభ్యులు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ భూ కబ్జాలో అక్రమ రిజిస్ట్రేషన్‌లో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన కొంత మంది కీలకంగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

టిడిపి, వైసిపి నాయకుల మధ్య
భూ వివాదం

- భూమి కోసం టిడిపి, వైసిపి నాయకుల మధ్య తలెత్తిన ఉద్రిక్త వాతావరణం
- 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఏనాడు లాఠీ దెబ్బలు రుచి చూసిన దాఖలాలు లేవు
- న్యాయం కోసం పోరాడితే దౌర్జన్యానికి పాల్పడతారా ?
- తెరవెనుక రాజకీయ శక్తుల ఆటలకు అడ్డుకట్ట వేస్తాం
- ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే కందికుంట



నిరసనలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగస్టు 24, ప్రభాతవార్త :

పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీలోని సర్వే నెంబర్ 41లో బుధవారం నెలకొన్న భూ వివాదంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణానికి తెరలేపింది. వైసిపి, టిడిపి నేతల మధ్య వివాదం చిలికి చిలికి ఘర్షణ వాతావరణానికి దారి తీసింది. ఇందులో భాగంగా టిడిపి వర్గానికి చెందిన వారికి న్యాయం చేయాలంటూ కదిరి మాజీ ఎమ్మెల్యే కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ డిమాండ్ చేశారు. అయితే వైసిపి పార్టీకి చెందిన నాయకులు తమ ఆధిపత్యాన్ని చలాయించి అక్కడికి జేసిబి, బోరు రిగ్గులను సైతం ఆ భూమిలోకి ప్రవేశించడం జరిగింది. అధికార పార్టీ నాయకులు పోలీసు అధికారులు, సిబ్బందిని పహరాగా పెట్టి టిడిపి శ్రేణులను అడ్డుకోవడం జరిగింది. ఒ దశలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఇరువర్గాల మధ్య నెలకొనడంతో పోలీసులు లాఠీ చార్జ్‌కు పూనుకున్నారు. ఈ సంఘటనలో కందికుంట వెంకటప్రసాద్ చేతికి సైతం తీవ్ర గాయం అయింది. విషయం తెలుసుకున్న టిడిపి కార్యకర్తలు ఆ భూమిలోనే నిరసన కార్యక్రమం చేపట్టారు. పోలీసులను టిడిపి శ్రేణులు అడ్డుకుని ఆందోళనను నిర్వహించారు. ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ 20 ఏళ్ల ప్రజా జీవనంలో, రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాజీలేని పోరాటం చేశామని ఏనాడూ లాఠీ దెబ్బలు రుచి చూడలేదన్నారు. అన్యాయం జరుగుతుందే ప్రశ్నించడానికి వెళితే తనపై లాఠీ చార్జ్ చేశారన్నారు. తాతల కాలం నాటి నుంచి సంక్రమించిన భూమి అన్యాక్రాంతం అవుతుంటే రెవెన్యూ, కోర్టును ఆశ్రయించి గతంలో పనిచేసిన ఆర్డీఓ సోమశేఖర్ అనే వ్యక్తికి ఆ భూమిపై హక్కులు లేకుండా పాసుబుక్కు, వన్‌బి రద్దు చేయడం జరిగిందన్నారు. తదుపరి సివిల్ కోర్టులో సోము అనే వ్యక్తి సూట్ వేసి పెండింగ్ పెట్టడం జరిగిందన్నారు. 2016వ సంవత్సరంలో ఈ భూమిపై ఆర్డర్ కూడా వేయడం జరిగిందన్నారు. సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూమిని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమకు సంబంధించిన ఆస్తి అని 40 మందికి ప్లాట్లను విక్రయించామని లెక్కలు చూపించడం సమంజసమేనా అని కందికుంట ప్రశ్నించారు. కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న ఆస్థిని కొనుగోలు చేయడం తప్పని సూచించామన్నారు. వారం రోజులుగా తహశీల్దార్‌కు 145వ సెంక్షన్‌ను ఇంపోజ్ చేయమని చెప్పడం జరిగిందని తీరా ఇప్పుడు పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు సెక్షన్ 145 ఇంపోజ్ చేయడం కుదరదని చెప్పడం ఏ మాత్రం సమజసంగా లేదన్నారు. ఈ సెక్షన్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి సర్వధికారాలు కందికుంట వెల్లడించారు. రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించామని పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్న పరిస్థితిని వివరించామని అలాగే ఒక వ్యక్తిపై దౌర్జన్యం చేసి అతని ఆస్థిని లాక్కొనే కార్యక్రమం కూడా జరుగుతుందని ముందే గ్రహించి చెప్పామన్నారు. గత మంగళవారం రాత్రి నుండి సోము అనే వ్యక్తి పలుమార్లు పోన్ చేశారని తన భూమిలోకి బోరు బండిని తీసుకువచ్చి తవ్వాకాలు చేస్తారని చెప్పారని ఈ విషయమై ఇరువార్గలు కూర్చొని సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించడం జరిగిందన్నారు. అయితే అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైసిపి నేతలు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. తెరవెనుక రాజకీయ శక్తులు ఉండి ఇటు వైసిపిని అటు పోలీసులను ఆట ఆడిస్తున్నారన్నారు. ప్రతి విషయానికి తనను పోలీసులు రావద్దనడం ఏ మాత్రం సముచితంగా లేదని ఊరిలో అన్యాయం జరిగితే చేతులు కట్టుకుని ఉండే పరిస్థితే లేదన్నారు. అధికార పార్టీ నాయకులకు తలొగ్గి పోలీసులు తమపై లాఠీ చార్జ్ చేయడం సిగ్గుచేటుగా అభివర్ణించారు. మాజీ ఎమ్మెల్యే అన్న కనీస విచక్షణ కోల్పోయి లాఠీ చార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికే పెద్ద గొడ్డలిపెట్టులని కందికుంట ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని వైద్య సేవలు చేయించుకున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూమి పత్రాలు చూపిస్తున్న సోము

కందికుంట ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన టిడిపి శ్రేణులు

ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి - తాడిపత్రి మండలంలోని గన్నేవారిపల్లి వద్ద నున్న హౌసింగ్ లేఔట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

నూతన ఇంటిని ప్రారంభిస్తున్న కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కింద హౌసింగ్ లేఔట్‌లో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడిపత్రి మండలంలోని గన్నేవారి పల్లి వద్ద నున్న హౌసింగ్ లేఔట్‌లో ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పూర్తయిన ఇళ్లను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కింద హౌసింగ్ లే ఔట్‌లో ఇళ్ల నిర్మాణాలు నిదానంగా జరుగుతున్నాయని, నిర్మాణాలను వెంటనే వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణాలు వేగంగా జరిగేలా కూలీలను ఎక్కువ మందిని నియమించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆగకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లే ఔట్‌లో నీటి సరఫరా కోసం ఇంటర్ కనెక్షన్ ఇవ్వాలని, వారం రోజుల్లోగా పనులు పూర్తిచేయాలని, నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ కనెక్షన్ పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి వారం 30 ఇళ్లు బేస్మెంట్ స్థాయి చేరుకునేలా నిర్మాణాలు చేపట్లాన్నారు ఆప్షన్-3 కింద ఇళ్ల నిర్మాణాల విషయమై లబ్దిదారుల జియో ట్యాగింగ్ చేయాలన్నారు. తాడిపత్రి పట్టణ పరిధిలోని గన్నేవారిపల్లి, ఎర్రగుంటపల్లి, మరోలే ఔట్‌లో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పనులు జరిగేలా చూడాలన్నారు. గన్నేవారిపల్లి లే ఔట్లలో మొత్తం 1,328 ఇళ్ల మంజూరుకాగా, అందులో నాట్‌స్టార్టెడ్‌లో 12 ఇళ్లు, బిలో బేస్మెంట్ స్థాయిలో 759, బేస్మెంట్ స్థాయిలో 350, ఆర్ఎల్ స్థాయిలో 39, రూఫ్‌స్థాయిలో 69 ఇళ్లు ఉండగా, మరో 19 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. ఆలస్యంకాకుండా ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా అధికారులు దృష్టిసారించాలని జిల్లాకలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తాడిపత్రి మండలంలోని పెద్దపొలమడ గ్రామంవద్ద సచివాలయభవన నిర్మాణాన్ని పరిశీలంచారు. సచివాలయ భవననిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లాకలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ మధుసూధన్, తహశీల్దారు మునివేలు, ఎంపిడిఓ రంగారావు, ఏఈ సంధ్య, వివిధ శాఖల అధికారుల, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

హౌసింగ్ లేఔట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

పంటపొలాలు బీడు లేకుండా చూడండి

- వ్యవసాయ, ఉద్యానవన అసిస్టెంట్లు పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఎక్కడా కూడా పంటలు సాగు అయ్యే పొలాలు బీడు లేకుండా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలు నందు జిల్లా స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ క్రాప్ బుకింగ్‌ను 100% నమోదు చేయాలని, 65% మించకుండా ఇప్పటి వరకు పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి డేటా ఆర్‌బికె స్థాయిలో సేకరించాలన్నారు. ఆర్‌బికెలలో వ్యవసాయ, ఉద్యానవన అసిస్టెంట్లు విషయ పరిజ్ఞానిన్న పెంపొందించుకోవాలని, అందుకు మండల వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో వారికి అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా తగినంత మంది అధికారులు అందుబాటులో ఉన్నారని, ఎక్కువ మంది రైతులు పంటలు సాగు చేయకుండా భూములు బీడుగా వదిలివేస్తున్నారని, అలాగే ప్రభుత్వ భూములు, చౌడునేలలు కూడా ఎక్కువగా ఉన్నాయని జిల్లాలో సాగుకు అనుకూలమైన పంట పొలాలు బీడులేకుండా ఎదో ఒక పంట వేయుటకు ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ఉద్యాన శాఖ కార్యాలయాల్లో 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించడానికి కమీషన్ కార్యాలయానికి సిఫార్సు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. కదిరి, తనకల్లు, ముదిగుబ్బ తదితర మండలాల రైతులు ప్రొద్దు తిరుగుడు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవడం జరిగినట్లు ఫిర్యాదు అందాయన్న విషయంపై కలెక్టర్ వివరణ కోరగా నంద్యాల విత్తనాభివృద్ధి సంస్థ శాస్త్రవేత్తలు ఆ ప్రొద్దు తిరుగుడు విత్తనాలను వారి ల్యాబ్‌కు తీసుకెళ్ళారని, వాటికి సంబంధించిన సమగ్ర నివేదిక ఇంకా అందలేదన్నారు. జిల్లాలో 192 ఆర్‌బికెలలో యంత్రసేవ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు తక్కువ ధరలో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు బాడుగకు ఇచ్చుటకు ఆయా రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకొనే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సున్నా వడ్డీరుణాల క్రింద ఒక లక్ష రూపాయల కన్నా తక్కువ పంట రుణం తీసుకున్న రైతులు సకాలంలో రుసం చెల్లించిన యెడల వారికి ప్రభుత్వం వడ్డీ తిరిగి వారిఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నీరీ జెడి సుబ్రమణ్యం, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారి మూర్తి, సంబంధిత శాఖల అధికారులు శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశానికి హాజరైన సంబంధిత శాఖల అధికారులు దృశ్యం

మీ నిర్లక్ష్యం వల్ల అర్హులకు సంక్షేమ పథకాలు అందకుంటే ఎలా..?

- సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే అనంత అసంతృప్తి

వృద్ధురాలితో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, అర్బన్ 24 ప్రభాతవార్త

మీ నిర్లక్ష్యం వల్లఅర్హులకు సంక్షేమ పథకాలు దూరం చేస్తే ఎలా అని సిబ్బంది తీరుపై అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 21వడివిజన్‌లో స్థానికకార్పోరేటర్ సాకే చంద్రలేఖతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికులకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఇదే సందర్భంలో స్థానికులనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఒక విద్యార్థి తనకు అమ్మఒడి రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కారణాలను సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ఆరాతీశారు. రెండు విద్యుత్ మీటర్లు నమోదై ఉన్నందున అమ్మఒడి రాలేదని సిబ్బంది సమాధానం ఇవ్వగా ఎమ్మెల్యే వారి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ నిర్లక్ష్యం వల్ల సంబంధం లేని వాటికికూడా విద్యుత్ మీటర్‌కు ఆధార్‌ను అనుసంధానం చేయడం వల్లే అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత మంది వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నప్పటికీ అర్హులకు సంక్షేమ పథకాలు అందకుంటే ఇంతమంది ఉండి ఉపయోగంఏమని ప్రశ్నించారు. విధులను బాధ్యతా యుతంగా చేపట్టాలని అర్హులెవరికీ సంక్షేమ పథకాలు దూరమయ్యే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా స్థానికులు అనేక మంది కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే పలు పనులు మంజూరయ్యాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయిస్తామన్నారు. అదే విధంగా స్థానిక ఉర్దు నగర పాలక సంస్థ పాఠశాలలో ఎమ్మెల్యే తనిఖీ చేయగా విద్యార్థుల అటెండెన్స్‌లో అప్పటి వరకు వేసి ఉండకపోవడానిక గమనించి స్వయంగా విద్యార్థుల అటెండెన్స్‌ను ఎమ్మెల్యేవేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటంపై ఉపాధ్యాయుల నుంచి ఎమ్మెల్యే ఆరాతీయగా అనేక మంది ఇతర పాఠశాలలకు టీసీ తీసుకెళ్ళారని వారు సమాధానం ఇవ్వగా మీ పనితీరు సరిగా ఉంటే విద్యార్థులు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో నాడునేడు పనులపై ఎమ్మెల్యే ఆరాతీశారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, డివిజన్ కన్వీనర్ సాకే కుళ్లాయిస్వామిలతోపాటు పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు అధికారులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్‌లో పెద్దపప్పూరు రెండవ స్థానం

పెద్దపప్పూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఈ క్రాప్ బుకింగ్ నమోదులో జిల్లాలోనే పెద్దపప్పూరు రెండవ స్థానంలో వుందని అగ్రికల్చర్ జెడి చంద్రనాయక్ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి తెలియచేశారు. మండలంలోని షేక్‌పల్లి గ్రామం సమీపంలో రైతు రవీంద్రారెడ్డి పొలంలో ఖరీఫ్ సీజన్‌లో చేపడుతున్న జాయింట్ అజ్మోయిష్ ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను త్వరితగతిన పక్కాగా చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేసేందుకు రైతు పొలం వద్దకు వెళ్లేటప్పుడు సంబంధిత రైతుకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా సరైన సమాచారం నమోదు చేయాలన్నారు. ఏ పొలాన్ని కూడా వదలకుండా ఈ క్రాప్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. రైతు పొలం వద్దకు వెళ్లి పేరు, ఆధార్, మొబైల్ నెంబర్, పంట, విస్తీర్ణం, పంట రకం, సర్వేనెంబర్, తదితర అన్ని రకాల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు నమోదు చేసిన ఈ క్రాప్ బుకింగ్ నమోదు వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, వ్యవసాయశాఖ జెడి చంద్రానాయక్, తహశీల్దార్ షర్మిల, ఎంపిడిఓ రామకృష్ణ, ఎఒ ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

సాధారణ సర్వసభ్య సమావేశం

- చర్చలు భేష్ ..తీర్మానాలు గుడ్

కుందుర్పి,ఆగష్టు,24 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్ష్యురాలు కమలమ్మనాగరాజు

మండలకేంద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనంలో మండల అధక్ష్యురాలు కమలమ్మ నాగరాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. యంపిడిఓ యల్ నారాయణస్వామి కీలక పాత్ర వహిస్తూ భాధ్యతా యుతంగా సమావేశం నిర్వహించారు. అధ్యక్షులుగా కమలమ్మ నాగరాజు భాధ్యతలు చేపట్టగా జెడ్పిటిసి బి.రాధా స్వామి, వైస్‌యంపిపిలు బిజి సోమనాథ్ శ్రీలక్ష్మిఅజయ్‌బాబు కో-అప్సన్ సభ్యులు ముక్తీర్ అశీనులయ్యారు. పరిచయ కార్యక్రమం అనంతరం యంఈఓ ఓబులపతి పాఠశాలకు సంబందించి సమాచారం తెలుపగా, మాయదార్ల పల్లి పాఠశాలవిషయంపై వాడి వేడిగా చర్చజరింది. స్టేట్ వెల్ పాలసీని ఎవరు మార్చలేమని యంఈఓ పేర్కొన్నారు. తెనగల్లు మహంతపురం యర్రగుంట బసాపురం పంచాయితీలు వేరుచేసి సం,రాలు గడచిన సర్‌చార్జీలు రాక మౌలిక వసతులు సమకూర్చుకోలేక అభివృద్ధి కుంటుబడుతున్నందన సింగల్ విండో అధ్యక్షులు ఎఆర్ వన్నూర్ రెడ్డి అవేదన వ్యక్తపరిచారు. 15వ వార్ష క సం,రానికి సంబందించి బడ్జెట్,సర్పంచులచే అడావిడిగా అకౌంట్సు ఓపన్ చేయించిన చిల్లి గవ్వ పడలేదని చర్చజరిగింది. .బెస్తరపల్లి మీదుగా బెంగళూరు బస్సురద్దు చెయ్యడం ఏమిటి? 30సం, లురూటు సర్వీసు బస్సును రద్దుచేసే అధికారం ఏవరు యిచ్చారు. (కళ్యాణదుర్గం టూ చెళ ృకెర) కళ్యాణదుర్గం,కుందుర్పి మలయనూర్ వడ్డేపాళ్యం రిటర్న్ నాగేపల్లి గేట్ డైరక్టగా పోవు ప్రయాణికులు ఈ బస్సు ఏక్కుతారా?సిబ్బందితో సత్‌సంబదాలు సరిగాలేవని సమావేవంలో తేటతెల్లమయింది మంత్రివర్యులతో మట్లాడు తామని పేర్కొన్నారు.వైస్‌అర్ క్రాంతి పథకంలో సంఘాలలో దాగియున్న అవినీతిని గ్రామ సర్పంచ్ మారుతేశ్వరిరామూర్తి సంఘాలు భవవిషత్‌ను చర్చకుతీసుకొనిరాగా సర్పంచులు యంపిటిసీలు చర్చకుదిగి బుక్కులు వ్రాయడానికి రుణాలు మంజూరు చేయిండానకి 1000 రు,వసూలు చేస్తునట్లు తెలిపారు. ఎపియం హుసేన్ ప్రతిసారి సమావేశానకి గైరుహాజరుకావడం దారుణం అన్నారు.అనిమినేటర్సుకు జీతాలు యివ్వడం లేదా వాస్తమని తేలితే పిడికి రిపోర్టుచేసి యంపిడిఓ తొలగిస్తామన్నారు. యస్ యస్ ఎ ఇంజనీయర్ వసీమ్ సర్వసభ్యసమాశేంలో దర్శనమిచ్చి దాఖలాలు లేవన్నారు కోట్లలలో పనులు జరుగుతున్న చేప్పేదెవరు. పంచాయితీ రాజ్ ఇంజనీర్ వర్రప్రసాద్ తమ పరిదిలో జరుగుతున్న పనుల వివరాలు వివరించారు.వివిదశాఖలకు సంబందించి అధికారులు తమ పనులను తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది యంపిడిఓ కార్యాలయ సిబ్బంది సచివాలయ సిబ్బంది 17శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కలిసికట్టుగా శ్రమిద్దాం

-నిధులులేక గ్రామాభివృద్ధి కుంటుపడిందని అవేదనవ్యక్తంచేసిన సర్పంచ్‌లు

-ఈ క్రాపింగ్ పగడ్బంధీచే చేసి రైతులకు న్యాయం చేయాలని విన్నవించుకొన్న ప్రజాప్రతినిధులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, హాజరైన అదికారులు, ప్రజాప్రతినిధులు

బ్రహ్మసముద్రం అగస్ట్ 24 ప్రభాతవార్త,

మండల అభివృద్ధికి కలిసికట్టుగా శ్రమించాలని ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి అన్నారు.చెత్తచేకరణకు అవసరమైన సైకిళ్ళు పంపిణీచేసిన అనంతరం ఎంపిడీఓ కార్యాలయంలో భుధవారం ఎంపిపి,ఎంపిడీఓ వెంకట్‌నాయుడు అధ్యక్షతన ఏర్పాటుచేసి సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వంనుండి నిధులులేక మండలాభివృద్ధి చేయలేక పోతున్నామని అందరూ కలిసికట్టుగా నిధులు వచ్చేలా పోరాడుదాం అనిఅన్నారు. అనంతరం అగ్రికల్చర్ అధికారి సరిత మాట్లాడుతూ సెప్టెంబర్ 5 తేదీ లోపల రైతులు ఈక్రాప్‌బుకింగ్ చేసుకోవాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ రైతులకు సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూముల రీసర్వే పనులు జరుగుతున్నాయని దీనిద్వారా రైతుల భూసమస్యలు పరిష్కారం అవుతాయని 2024 లోపు మండలంమొత్తం రీసర్వే పనులు పూర్తిచేస్తామని అన్నారు. అనంతరం పదిఎకరాలపైవున్న రైతులకు,ఎండుమిర్చి రైతులకు ఇన్సూరెన్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని సభాదృష్టికి తీసుకొచ్చారు ఈసారైనా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చేయాలని అన్నారు. అనంతరం పంఛాయి రాజ్ ఇంజనీర్ విజయ క్రిష్ణ మాట్లాడుతూ మండలవాయప్తంగా సచివాలయాలు, అర్‌బీకేలు,వెల్‌నెస్ సెంటర్ భవననిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేశేలా చర్యలు తీసుకొంటానని అన్నారు. అనంతరం పోలేపల్లి సర్పంచ్ శెట్టిగారి మంజునాథ పంఛాయితీ అభివృద్ధికి నిధులులేక ఇబ్బందులు పడుతున్నామని చిన్నచిన్న పనులు చేయాలన్నా నిధులు లేక ఇంతవరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంపై అజండాలో పెట్టాలని తెలిపారు.అనంతరం సచివాలయ సిబ్బంది పనితీరు, హాజరుపై చర్యలు తీసుకోకపోతే ఉద్యోగులు ఇస్టానుసారంగా హాజరవు తున్నారని సభాదృస్టికి తీసుకొచ్చారు.అనంతరం జడ్‌పిటీసి ప్రభావతి మాట్లాడుతూ సభాదృస్టికి వచ్చిన సమస్యలను జడ్‌పి సమావేశం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కారానికి అవసరమైన నిధులు వచ్చేలా చేస్తానని అన్నారు ఈ కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు. సమావేశం అనంతరం ఎంపిడీఓ వెంకట్‌నాయుడు మండలంలోని కన్నేపల్లిలోని చెత్తనుండి సంపద తయారీ కేంద్రంను అకస్మిక తనికీచేసి గ్రీన్ అంబాసిడర్ల పనితీరు చెత్తసేకరిస్తున్న తీరును అడిగి తెలుసుకొన్నారు.గ్రామాలలో చెత్తలేకుండా చేయాలని తడిచెత్త,పొడిచెత్తను వేరుచేయాలని సూచించారు

సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ

- గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులకు ఆదేశం

కనగానపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

సిబ్బందితో మాట్లాడుతున్న డిఎల్ డిఓ శివారెడ్డి

మండల పరిధిలోని తూమచెర్ల సచివాలయాన్ని బుధవారం ధర్మవరం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి శివారెడ్డి తనిఖీ చేశారు. గైర్హాజరైన కొండపల్లి కార్యదర్శి మూర్తి 35 శాతం, విఆర్‌ఓ నల్లప్ప 5 శాతం, ఎలక్ట్రిక్ ఎనర్జీటీ అసిస్టెంట్ షేక్షావలి 11 శాతం నమోదైన బయోమెట్రిక్‌ను పరిశీలించి వారిపై ఆగ్రహంవ్యక్తం చేశారు. బయోమెట్రిక్ శాతం తక్కువగా ఉండటంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఓ లక్ష్మినారాయణకు ఆదేశించారు. గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ హెచ్‌ఎం జీలాన్‌ఖాన్‌కు మెనూ ప్రకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమిపూజ చేసిన ఎంపిపి,జడ్‌పిటీసి

బ్రహ్మసముద్రం అగస్ట్ 24 ప్రభాతవార్త,

మండలంలోని ఎర్రగొండాపురం గ్రామంలోవున్న యంపియూపి స్కూల్‌కు నాడు-నేడు ఫేస్2 అభివృద్ధి పనులకింద మంజూరైన 16 లక్షల పనులకుగాను గ్రామ ఇన్‌చార్జ్ పాలబండ్ల చంద్రశేకర్ అధ్యక్షతన పనులు ప్రారంభించారు. ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,జడ్‌పిటీసి ప్రభావతి, వేపులపర్తి ఎంపిటీసి భూషప్ప వైసీపి కార్యకర్తలు తదితరులు భూమిపూజ చేసిపనులు ప్రారంభించారు

భూమి పూజ చేస్తున్న దృశ్యం

బాల్య వివాహాలను అరికట్టండి

బొమ్మనహాళ్, ఆగస్టు 24 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులు

మండల కార్యాలయంలోని వైకెపి కార్యాలయంలో బుధవారం తహశీల్దారు శ్రీనివాసులు అధ్యక్షతన బాల్య వివాహాలు అరికట్టాలని బాలికల సంరక్షణ సంస్థ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లా డుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోగల బాల్య వివాహాలను అరికట్టాలని మండల కమిటీలను ఏర్పాటు చేసి మహిళల పట్ల జరుగుతున్న సంఘటనలు, బాల్య వివాహాలు, లింగనిర్ధారణలు అరికట్టడానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఆర్డిటి సంస్థ అన్ని ప్రభుత్వ శాఖలను కలిపి పనిచేయాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిడిఓ షకీలాబేగం, కణేకల్లు సెక్టర్ ఐసిడిఎస్ సిడిపిఓ యల్లమ్మ, డా.తహరున్నీసా, వైకెపి ఎపిఎం సురేఖ, ఎంఇఓ తిమ్మప్ప, రాయలసీమ జోనల్ బాలికల సంరక్షణ కోఆర్డినేటర్ కృష్ణమాచారి, సిఓ వణజ, చైల్డ్ లైన్ 1098 కోఆర్డినేటర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతామణి, కెజిబివి ఎస్ఓ మహ్మాలక్ష్మి, చైల్డ్‌లైన్ సిబ్బంది, చంద్ర, మోహన్, ఇర్ఫాన్, పంచాయితీ కార్యదర్శిలు, విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది వైకెపి సిబ్బంది, జమేదార్ సురేష్, ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి

గుడిబండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

గుడిబండ మండల పరిధిలోని యస్‌ఆర్ హట్టి గ్రామంలో నిర్వహించిన వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తల ప్రేమ్‌కుమార్ వివాహం జరిగింది. ఈ వివాహానికి ముఖ్య అతిథిగా వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కరుణాకర్‌గౌడ్, రంగస్వామి, ఎంపిటిసి పాతలింగప్ప, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు దేవరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ నాయకులకు ముందస్తు నోటీసులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 24 ప్రభాతవార్త

నోటీసు అందజేస్తున్న పోలీసులు

ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేధిన సిపిఎస్ రద్దు కోసం ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా అ అంధోళనా కార్యక్రమానికి హాజరు కాకూడదని ముందస్తుగా ఎపిటిఎఫ్ నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్యకు పోలీసులు నోటీసు జారీ చేయడం పట్ల ఆయన స్పందిస్తూ త్వరలోనే మండల శాఖల సమావేశాలు నిర్వహించి విజయవాడలో మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేసేందుకు దిశనిర్దేనం చేస్తామన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఉద్యోగుల న్యాయహక్కు ఒపిసిను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

బెళుగుప్ప, ఆగస్టు 24 ప్రభాతవార్త

దుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో బుధవారం రాయదుర్గం ఎడిఏ లక్ష్మినాయక్ ఎరువుల దుకాణాల తనిఖీ నిర్వహించారు. ఈ గ్రామంలో స్ర్రీనిధి ట్రేడర్స్, అరుణాఅగ్రో ఏజెన్సీ తనిఖీలో భాగంగా అన్‌లైన్ నందు ఎరువులను పరిశీలించగా లైసెన్సు లేని ఎరువులను రూ.2.30లక్షల విలువైన ఎరువులు నమోదు కాలేదని, ఎరువుల విక్రయాలను నిలిపివేసారు. ఎరువుల దుకాణాలలో వచ్చే రైతులకు ధరల బోర్డు ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి పృథ్వీసాగర్ పాల్గొన్నారు.

సూపరిండెంటుకు సన్మానం

బెళుగుప్ప, ఆగస్టు 24 ప్రభాతవార్త



సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ వెంకటరమణకు, డా॥కార్తీక్‌రెడ్డి, వైద్య సిబ్బంది సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15న ఉత్తమ అవార్డు రావడం వల్ల ఆరోగ్యకేంద్రానికి సంతోషం వ్యక్తం చేసామని, రాబోయే రోజుల్లో కూడా మన ఆరోగ్య కేంద్రానికి ఇలాంటి అవార్డు రావడం వల్ల మండంలోని ప్రజలు మన్ననలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

ఒంటిమిద్దిలో గణపతి,నాగులకట్ట ప్రతిష్ట

కళ్యాణదుర్గం, ఆగస్టు 24 ప్రభాతవార్త

గణపతి, నాగుల కట్ట ప్రతిష్ట నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో గణపతి, నాగులకట్ట ప్రతిష్టామహోత్సవాలు వేడుకగగా సాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థుల అహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వర నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుయువత నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దూదేకుల సంఘం కన్వీనర్‌గా శర్మస్‌వలి

కళ్యాణదుర్గం,ఆగస్టు 24 ప్రభాతవార్త

శర్మస్‌వలి

దూదేకుల సంఘం కళ్యాణదుర్గం నియోజకవర్గ కన్వీనర్‌గా పట్టణానికి చెంది తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచు శర్మస్‌వలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శర్మస్‌వలి దూదేకుల సంఘం కన్వీనర్‌గా ఎంపిక కావడం పట్ల టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.పి రమేష్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, వెలుగు లోకేష్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

కూపన్లు రాని వారు ఆధార్, రేషన్‌కార్డును ఇవ్వండి

అగళి, ఆగస్టు 24 ప్రభాతవార్త

పిఎం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఈ నెలలో మండలంలో వేలాది మందికి కూపన్లు వచ్చాయి. కూపన్లు ఉన్నవారు ఉచిత రేషన్‌ను తీసుకుని వెళ్లారు. కానీ ఇంకా మండలంలో దాదాపు 2వేలమంది రేషన్ కార్డు దారులకు కూపన్లు రాలేదు. అలాంటి వారికి బియ్యం ఎలా అని తహశీల్దారు జీలానిని ప్రభాతవార్త ప్రశ్నించగా అలాంటి వారుకూడా రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నకలును వాలెంటీర్ల ద్వారా, విఆర్‌ఓలకు అందిస్తే ఆ సమాచారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బియ్యం రానివారికి కూడా బియ్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దారు అన్నారు. కూపన్లు బియ్యం రానివారు తప్పనిసరిగా వాటిని సమర్పించాలని తెలిపారు.

ఆరిపోయిన ఆ ఇంటి దీపం..!

-షేక్షానుపల్లి గ్రామంలో నీటి తొట్టెలోపడి చిన్నారి మృతి

ఉరవకొండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

గంగోత్రి మృతదేహం

ఆ ఇంటి దీపం ఆరిపోయింది. చిన్నారితల్లి తన బుడిబుడి అడుగులతో చేసే సందడి మూగబోయింది. ఏడాదిన్నర వయసుగల చిన్నారి గంగోత్రి ఇంటి పక్కన నీటి తొట్టెలోపడి చనిపోయిన హృదయవిదారక ఘటన ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకొంది. చిన్నారి కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

షేక్షానుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయం ద్వారా జీవనం సాగించే బోయ దేవేంద్ర, సుహాసిని దంపతులు ఆటో స్టాండ్ వన్నూరుస్వామి కట్టవద్ద కాలనీలో నివాసం ఉంటున్నారు. వారికి ముగ్గురు కుమార్తెలు సంతానంకాగా పెద్దపాప ప్లవల్లిక, రెండో కుమార్తె దాదాపు ఏడాదిన్నర క్రితం ఆయాసంతో మృతి చెందగా మూడవ కుమార్తె గంగోత్రి. బుధవారం ఉదయం 9 గంటల మధ్య తండ్రి, ఇతర కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లగా ఇంటివద్ద తల్లి సుహాసిని, నాయనమ్మ ఉన్నారు. తల్లి పెద్దపాప ప్రవల్లికకు జడ వేసుకొంటూ కూర్చొగా లెట్రిన్ కూర్చొని వచ్చిన చిన్నారి గంగోత్రి ఇంటిపక్కన గుంతతీసి బండలతో నిర్మించిన తొట్టెలో నీటితో ముడ్డి కడుక్కొంటూ ప్రమాదవశాత్తు తొట్టెలోపడి పోయింది. ఇప్పటిదాకా అక్కడేవున్న గంగోత్రి కనబడకపోవడంతో గాలించిన తల్లికు గంగోత్రి తొట్టెలో కనబడటంతో బయటకు తీసి ఉరవకొండలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు చిన్నారి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. చిన్నారి మృతదేహంవద్ద తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడం అందరినీ కలిచి వేసింది. చిన్నారి మృతదేహానికి గ్రామంలో అంతక్రియలు నిర్వహించారు. ఘటనపై పోలీసులు ఆరా తీశారు.

ఎర్రగుడి నుంచి హేమావతి దాకా పర్యటక వలయాన్ని అభివృద్ధి చేయాలి

- పర్యటక నిపుణుడు మైనాస్వామి

మాట్లాడుతున్న పర్యటక నిపుణుడు మైనాస్వామి

పెనుకొండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

కర్నూలు జిల్లాఎర్రగుడి నుంచి శ్రీ సత్యసాయి జిల్లా హేమావతి వరకు గల ముఖ్య మైన చారిత్రక ప్రదేశాలు, పర్యటక స్థలాలను కలుపుతూ బృహత్ పర్యటక వలయాన్ని (మెగా టూరిజం సరూ ్క్టట్) అభివృద్ధి చేయాలని పర్యటక నిపుణుడు, చారిత్రక పరిశోధకుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని రామభద్రాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎర్రగుడి వద్దగల అశోకుని శాసనాలు, గుత్తికోట, పెనుకొండ, లేపాక్షి, హేమావతి పర్యటక ప్రదేశాలను కలుపుతూ పర్యాటక వలయాన్ని రూపొందించాలన్నారు. ఒకే చోట అశోకునికి చెందిన 16 శాసనాలున్న ఎర్రగుడి అంతర్జాతీయ పర్యటక ప్రదేశంగా అభివృద్ధి కావాలని అభిలాషించారు. గుత్తికోట-ప్రాచీనభవనాలు, పెనుకొండ కోటలోని గగన్ మహల్, అద్భుతమైన ఆలయాలు, లేపాక్షి వీరభద్రస్వామి గుడి శిల్ప సంపద-తైల వర్ణచిత్రాలు, 8, 9వ శతాబ్దానికి చెందిన నోలంబ పల్లవులకు చెందిన సిద్ధేశ్వర-దొడ్డేశ్వర దేవాలయాలను పర్యటకులు ఆశించిన స్థాయిలో సందర్శించడం లేదనిమైనాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు వేదవ్యాస్, పిఎస్ మాతృశక్తి సంయోజక నీలిమగురుమూర్తి, కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ శ్రీరాములు, జయప్రకాష్, జి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎలుగుబంటి సంచారం భయాందోళనలో ప్రజలు

అగళి, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఎలుగుబంటి సంచరిస్తున్న దృశ్యం

ఎలుగుబంటి పొలాల్లో కాకుండా ఏకంగా గ్రామాల్లో తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రామాపురం పొలిమేర, గ్యారగొండన హళ్లి పరిసర ప్రాంతాలతోపాటు అర్ధ రాత్రి బ్రాహ్మణవీధి మారెమ్మ గుడి ప్రాంతంలో తిరగడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ రాత్రి నిద్రపోయారు. ఎలుగుబంటి గ్రామాల్లో సంచరిస్తున్నా అటు అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. కావున అటవీ శాఖ అధికారులు చొరవ తీసుకుని ఎలుగుబంటి సంచారాన్ని అరికట్టాలని కోరుతున్నారు.

అతని సేవలు మరపురానివి

అగళి, ఆగస్టు 24 ప్రభాతవార్త



అధికారిని సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది తహశీల్దారు

మండల సర్వేయర్‌గా శామ్యూల్ ఆనంద్‌బాబు సేవలు గొప్పవని తహశీల్దారు జీలాని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సర్వేయర్ పదోన్నతిపై ధర్మవరం డివిజనల్ సర్వేయర్‌గా బదిలీ అయ్యారు. రెండేళ్లపాటు మండల సర్వేయర్‌గా అత్యుత్తమ సేవలు అందించారని, వారికి వీడ్కోలు,సాన్మనం చేశారు. తహశీల్దారుతో పాటు డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ, విఆర్‌ఓలు, సర్వేయర్లు కార్తిక్, శీను, జీవన్, రంగనాథ్, విఆర్‌ఓలు దొడ్డేగౌడ, నరసింహమూర్తి, మధూడి నరసింహా మూర్తి, నాగరాజు, మంజుళ, నాగరత్న, లావాణ్య, రెవెన్యూ సిబ్బంది సన్మానించారు.

వడ్డెర చైతన్య సదస్సును విజయవంతం చేయండి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లిలో ఈ నెల 28వతేదీన జరగనున్న వడ్డెర చైతన్య సదస్సును విజయవంతం చేయాలని చిలమత్తూరు మండల వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోదూరుతోపులో వడ్డెర సంఘం నాయకులు బత్తలపల్లిలో జరగనున్న వడ్డెర చైతన్య సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. చిలమత్తూరు మండల వ్యాప్తంగా వున్న వడ్డెరులు బత్తలపల్లిలో జరిగే వడ్డెర చైతన్య సదస్సుకు పెద్దఎత్తున తరలిరావాలని వడ్డెర సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మిఠాయి నారాయణప్ప, మాజీ ఎంపిటిసి కనిశెట్టిపల్లి సూర్యనారాయణ, పందిపర్తి గంగాధర్, కె.వడ్డిపల్లి మాజీ వైస్‌ఎంపిపి నాగార్జున, పరిటాల వెంకటేష్, శ్రీదేవి, వెంకటరామప్ప, సుధాకర్, డాబా చంద్ర, నలరాళ్లపల్లి మంజునాథ్, అరటికాయ వెంకటేష్, చిన్నపురెడ్డిపల్లి గంగాధర్, పాలేపల్లి ఈశ్వర్, వెంకటేష్, వడ్డి చెన్నంపల్లి ధను, క్రిష్టప్ప, వడ్డిపల్లి నిర్మాడప్ప, రాజు, భాస్కర్, కోదూరు కిట్ట, భూమయ్యగారిపల్లి అంజి, కోదూరు నారాయణప్ప, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం, ఆగస్టు 24 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామానికి నియోజకవర్గం టిఎన్‌ఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షులు మధు కూతురు నామకరణోత్సవానికి మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఉపాధ్యక్షులు మద్దనకుంట రఘు, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, సర్పంచ్ ధనుంజయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచ్ శకునప్ప, మద్దనకుంట రవి, తిప్పేస్వామి, నరసింహామూర్తి, టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జవనడుకు రంగా, మురళీ తదితరులు పాల్గొన్నారు.

శుభ కార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు, జాగ్రత్తలు తప్పక పాటించాలి

-ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

ఉరవకొండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

ఈనెల 31వ తేదీ నుండి జరిగే వినాయక చవితి వేడుకల్లో నియమ నిబంధనలు, జాగ్రత్తలు తప్పక పాటించాలని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఎస్ఐ టి.పి.వెంకటస్వామితో కలిసి మాట్లా డారు. వినాయక చవితి వేడుకల్లో కీలకమైన పందిళ్లు, మంటపాలు ఏర్పాటు చేసుకోవడం కోసం వేడుకల నిర్వాహకులు పోలీస్ స్టేషన్‌లో తప్పక అనుమపతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీ ఏర్పడి వివరాలు పోలీస్ స్ట

హాస్టల్స్‌లో అడ్మిషన్లు పెంచడానికి చర్యలు తీసుకోండి

- ఏఎస్‌డబ్ల్యూవోలకు ఎస్సీ వేల్ఫేర్ డీడీ ఆదేశం

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ లో ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వంద అడ్మిషన్లకు గాను పలు హాస్టల్స్‌లో 50 కంటే తక్కువ అడ్మిషన్లు ఉన్న హాస్టల్స్‌పై ఈనెల 24వ తేదీ వార్త దినపత్రికలో అడ్మిషన్లు లేక ఎస్సీ హాస్టల్స్ వెల వెల...!అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి ఆ శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా యంత్రాంగం స్పందిం చింది. ఆ శాఖ డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డి బుధవారం తన ఛాంబర్‌లో ఏఎస్‌డ బ్ల్యూవోలతో సమావేశం నిర్వహించారు. అడ్మిషన్లు తక్కువుగా ఉన్న మీ డివిజన్ పరిధిలోని హాస్టల్స్‌లో ఈ నెలాఖరు లోపు అడ్మిషన్ల సంఖ్యను పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఏఎస్‌డబ్ల్యూవోలను ఆదేశించారు. అడ్మిషన్లను పెంచకపోతే సంబంధిత వార్డెన్, ఏఎస్‌డబ్ల్యూ వోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా జేవీడీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు ఉద్యోగాలు ఇవ్వడానికి వారందరి వివరాల ను సేకరించాలన్నారు. అలాగే విద్యార్థులు, హాస్టల్ వార్డెన్, సిబ్బంది బయో మెట్రిక్ ప్రతి రోజూ వేస్తున్నారో లేదో అని కూడా తన సిబ్బందితో ఆరా తీశా రు. బయోమెట్రిక్ హాజరుపై పర్యవేక్షణ పెంచాలని ఏఎస్ డబ్ల్యూవోలను ఆదే శించారు. అనంతరం ఆయా హాస్టల్స్‌లో పనికిరాని వస్తువులను అక్కడ నుం చి తరలించడానికి చర్యలు తీసుకోవాలని ఏఎస్‌డ బ్ల్యూవోలు అందరూ కలిసి డీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవోలు దామో దర్‌రెడ్డి, నరసిం హరావు, రాధిక, ఫక్కీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న రైతులందరికీ భూ పంపిణీ

- ఎంపిపి యోగేశ్వరి

మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి

శింగనమల, ఆగస్టు 24 ప్రభాతవార్త

.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపడు తోందని, అర్హులై ఉండి సాగులో ఉన్న రైతులందరికీ ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని రెవెన్యూ అధికారులతో పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి కంచిరెడ్డి సుధ, మండల ప్రత్యేక అధికారి ఉమా శంకరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంపిపి యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ చిన్నమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభు త్వం ఈ క్రాప్ బుకింగ్ ప్రారంభించిందని, పంట సాగు చేసిన రైతులం దరూ వ్యవసాయ సిబ్బందికి సహకరించి, ఈ క్రాప్ బుకింగ్ తప్ప నిసరిగా చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం వెటర్నరీ అధికారి డా.కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నామని, అవస రమైన వారు సంప్రదించి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు ఈశ్వరమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఈఓఆర్డి శివనారా యణరెడ్డి, ఎంఇఓ నరసింహరాజు, ఏపిఎం నారాయణస్వామి, మండల వైద్యాధికారి ఫిర్దోస్ బేగం, ఆర్‌డబ్ల్యూఇఎస్ ఏఇ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శిలు, సర్పంచులు శింగనమల నాగమునెమ్మ, జలాలపురం తరిమెల రాజారెడ్డి, శ్యామలమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమాచారం సేకరించండి

- ఎస్‌బి పోలీసులకు జిల్లా ఏస్పీ ఆదేశం

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప

అనంతపురం క్రైం, ఆగస్టు 24 ప్రభాతవార్త

నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని జిల్లా ఎస్పీ డా.కె. ఫక్కీరప్ప ఆదేశించారు. శనివా రం జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బ ందితో నగరంలోని పోలీసు కా న్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గ్రా మాల వారీగా తాజా పరిస్థితులపై ఆరా తీశారు. అక్రమ మద్యం, ఇసుక, మ ట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై నిఘా వేయాలన్నారు. గ్రామాలలోని తాజా పరిస్థితులు, అవాంఛనీయ ఘటనలు తలెత్తే అవకాశముంటే ముందస్తు సమాచారం సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సిఐ చక్రవర్తి, ఇందిర, హెడ్ కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నా రు.

రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపట్టారు. వెహికల్ చెకింగ్స్ చేపట్టా ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, వాహనాల రికార్డులు, తదితర అంశాలపై తనిఖీలు చేస్తున్నారు. ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకున్నారు.

బహిరంగ మద్యపానంపై చర్యలు : జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యపానంపై చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు ఆయా పోలీసు స్టేషన్ పరిధులలోని ప్రాంతాలలో తనిఖీలు చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారు.

జెశ్యాప్ జిల్లా అధ్యక్షునిగా వీర శేఖర్‌రెడ్డి నియామకం

నూతన కమిటీని ఎంపిక చేస్తున్న జెశ్యాప్ నాయకులు

అనంతపురం సిటీ, అర్బన్ 24 ప్రభాతవార్త

జర్నలిస్టు స్పోర్ట్స్ అసోషియే షన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనంత పురం జిల్లా అధ్యక్షునిగా వీర శేఖర్‌రెడ్డిని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ పేర్కొన్నా రు. నగరంలోని ఆర్‌అండ్‌బి అ తిథి గృహంలో బుధవారం జె శ్యాప్ సమావేశాన్ని నిర్వహిం చారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జేశ్యాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగదీష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెశ్యాప్ బలోపేత ంలో భాగంగా గతంలో ఉమ్మడ జిల్లాగా ఉండి నూతన జిల్లాను ఆవిర్భవి ంచిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లోనూ నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా జెశ్యాప్ అధ్యక్షునిగా వీరశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దండు శివప్రసాద్ లను నియమించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులుగా యుగంధర్, రవికుమార్, శివకుమార్, జిల్లా కార్యదర్శిలుగా లక్ష్మినారాయణ, అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శిగా శేఖర్, కోశాధికారిగా లోకనాథ్, కార్యవర్గ సభ్యనిగా సిఎం రఫి, ఏళ్ల సాయికుమార్, శ్రీనివాసులను ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. జెశ్యాప్‌ను బలోపేతం చేసే దిశగా మండల స్థాయికి కూడా జేశ్యాప్ కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు మానసిక ఉల్లాసానికి క్రీడల్లో భాగస్వాములను చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కంచం ప్రభాకర్‌రెడ్డి, జేశ్యాప్ నేతలు చలపతి, శర్మ, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీ మూడవ సంవత్సరం డిగ్రీ ఆరవ సెమిస్టర్ ప్రాక్టికల్ తరగతులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

.డా.బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రభుత్వ కళాశాల అధ్యయన కేంద్రం బిఎస్సీ మూడవ సంవత్సరం 6వ సెమిస్టర్ ప్రాక్టికల్స్ తరగతులు ఈ నెల 25వ తేది నుంచి సెప్టెంబర్ 6వ తేది వరకు ప్రాక్టికల్స్ తరగతులు, పరీక్షలు జరుపబడునని విద్యార్థులకు టైమ్ టేబుల్ వారివారి అడ్రస్‌లకు పోస్ట్ చేయబడినదని, విద్యార్థులు వాట్సాప్ గ్రూప్‌లో కూడా పెట్టడం జరిగిందని, విద్యార్థులు మరింత సమాచారం కొరకు ఆఫీస్‌లో గానీ, 7382929602 నెంబర్‌లోగాని సంప్రదించాలన్నారు. జిల్లాలోని అన్ని అధ్యయన కేంద్రాల సైన్స్ విద్యార్థులకు తరగతులు, ప్రాక్టికల్ పరీక్షలు ఆర్ట్స్ కళాశాల అధ్యయన కేంద్రంలో జరుపబడునని, ప్రాంతీయ సమన్వయ కేంద్ర కోఆర్డినేటర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

సాకే వెంకటరాముడు అంత్యక్రియలు

- పెద్ద ఎత్తున హాజరైన రాజకీయ నాయకులు

అంత్యక్రియలకు జరుగుతున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీసీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాకే వెంకటరాముడు అంత్యక్రియలు బుక్కరాయసముద్రం అమ్మవారి పేట లోని వ్యవసాయ క్షేత్రంలో అనేక మంది అభిమానులు, బంధువల మధ్య ముగిశాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నాయకులు గంగవరం బుజ్జి ఆర్‌బికె నారాయణస్వామి, రాంబాబు, జేయం బాషా, ఇ.మారుతిగౌడ్, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జెడ్పీ ఛైర్ పర్సన్‌ను కలిసిన వయోజన విద్యాశాఖ డీడీ

ఛైర్ పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీడీ యం.వెంకట సుబ్బారెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు స్వీకరించిన యం.వెంకట సుబ్బారెడ్డి బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మకు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేశారు. త్వరలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం వస్తుందని, ప్రస్తుతం మండల స్థాయిలో జరుగుతున్న నిరక్షరాస్యుల సర్వేకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడీవోలు సహకరి ంచేలా జెడ్పీ సీఈవో ద్వారా ఉత్తర్వులు ఇప్పించాలని డీడీ ఛైర్ పర్సన్‌ను కోరారు. దీనిపై చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసులు, వయోజన విద్యాశాఖ ఏపీవో రామ సుబ్బారెడ్డి, ఎస్ఏ సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పుట్టా శ్రీధర్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

తహశాల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బుక్కరాయసముద్రం, ఆగస్టు 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీ పు రం, కొర్రపాడు గ్రామాలకు చెం దిన 32 మందికి 544డి రోడ్డు నిర్వాసితులకు నష్టపరి హారం చెల్లించాలని సిపి ఎం పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దా ర్ కార్యాలయం ఎదుట బుదవా రం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప మాట్లడుతు పైన తెలిపిన గ్రామాలకు సంబందించి 120 ఇండ్లకు పైగా 554డి రోడ్డు విస్తరణ కోసం 2019వ సంవత్సరంలో ఇండ్లు పోతాయని ఇండ్లకు మార్కి ంగ్ చేయడం జరిగింది.రోటరీపురం గ్రామంలో ఇంతవరకు ఆర్‌అండ్‌బి వారు సర్వేచేసి ఎస్టిమేషన్ కూడ వేయలేదన్నారు. ఈ మధ్యకాలంలో చాల మంది ఇండ్లు కట్టుకున్నారు.ప్రస్తుతం ఇసుక, సిమెంటు,కడ్డీలు, భూములరేట్ల ప్రకా రం నష్టపరిహారం చెల్లించాలన్నారు. 2013 భూసేకరణ చట్టంప్రకారం నిర్వా సితులకు న్యాయంచే యాలని కోరుతూ అనంతపురం నుండి బోగస ముద్రం నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో రెడ్డిపల్లి, రోటరీపురం,కొర్రపాడు గ్రామాలకు సంబందించి 173 మందికి సంబందించిన వివిధ రకాల నిర్మాణాలను రోడ్డు కు తీసుకోవడం జరిగిందన్నారు.అనంతరం సంబందిత తహ శీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పండ్ల తోట జిల్లా రైతు సంఘం కా ర్యదర్శి శీనివాసులు,మండల కార్యదర్శి కుళ్ళాయప్ప, నాగేంద్ర, పుల్లయ్య, నెట్టికంటి,చిన్నఆంజనేయులు,లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు దారులకు ఈనెల 27న పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించి జిఓ ఎంఎస్ నెంబర్ 153 (హెచ్ఆర్ఐపిఎల్‌జిఅండ్ పాలిసీ) డిపార్ట్‌మెంట్ 19/09/2018 సంచాలకులు, పౌర గ్రంథాలయశాఖ అనంతపురం వారి ఉత్తర్వులు ఆర్‌సి.నెంబర్ 18-ఎ3/2018, తేది 5/12/2018 ఉత్తర్వులను అనుసరించి గ్రేడ్-3 లైబ్రేరియన్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 27వ తేదిన కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉదయం 10 నుంచి 11:30 వరకు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

జాతీయ అవార్డుల దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబలిటీ, న్యూ ఢిల్లీ వారు వికలాంగుల సాధికారత కోసం పనిచేసిన వ్యక్తులు/సంస్థల కొరకు 2021-2022 సంవత్సరానికిగాను జాతీయ అవార్డులను ప్రకటించుట కుగాను ఆన్‌లైన్‌మోడ్ ద్వారా అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని ఈ నెల 28లోపు దరఖాస్తు చేసుకోవాలని పాఠవాల విద్యాశాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

మార్కుల జాబితాపై అభ్యంతరాలు తెలపండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

జోన్-4 పరిధిలోని ఏపి మోడల్‌స్కూల్స్‌లో కాళీగా ఉన్న టిజిటి. పిజిటి పోస్టులు కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేయడానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మార్కుల జాబితాను సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపరచామని, అభ్యర్థులు మార్కుల జాబితాను చూసుకొని ఏమైన అభ్యంతరాలుంటే పరిశీల నార్థము అభ్యర్థి స్వయంగ తగు ఆధారాలతో కడపలోని గాంధీ నగర్‌లో ఉన్న మునిసిపల్ హైస్కూల్‌లో ఈనెల 25, 26వ తేదీలలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు హాజరుకావాలని ఆర్జేడీ వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

యాదే హుస్సేన్ సభను జయప్రదం చేయండి

బుక్కరాయసముద్రం ఆగష్టు 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ముసలమ్మ కట్టవద్ద ఉన్న హజరత్ సయ్యద్ ఖాదర్ మోహిద్దీన్‌షా దర్గాప్రాంగనంలో ఈనెల 27న నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయాలని హందర్డ్ దర్గా కమిటి సభ్యులు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ కమిటి సభ్యులు మాట్లడుతు శనివారం సాయిత్రం మగ్రి బ్ నమాజ్ తర్వాత దర్గాలో సలామ్,పాతెహా ఖాని నిర్వహిస్తాం అనంతరం అన్నదాన కార్యక్రం జరుగును.రాత్రి 10 గంటలకు అథితులు హజరత్ సయ్యద్ షా అజీజు ల్లా ఖాద్రి సాహెబ్ (హైదరాబాద్) తోపాటు పలువురు ముస్లీమ్ మత పెద్దలు హాజరువుతారు.

మున్సిపల్ ఉన్నత పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘం నేత జివి.నారాయణరెడ్డి

మాట్లాడుతున్న ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘం జివి.నారాయణరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

మున్సిపల్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల జీవితాల బిల్లులు చేయుటకు ప్రధానోపాధ్యాయులకు డిడిఓ పవర్స్ మంజూరు చేయాలని ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘం జివి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయదుర్గం ప్రాం తంలో వివిధ పాఠవాలలను సందర్శిస్తూ పై విధంగా పేర్కొన్నారు. జిపిఎఫ్ అకౌంట్ ఓపెన్ చేసి, ఇంత వరకు మున్సిపల్ కమిషనర్ ఖాతాలో జమ చేయబడిన మొత్తం జిపిఎఫ్ అకౌంట్‌కు జమ చేయాలి. మున్సిపల్ ఉన్నత పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలు మున్సిపల్ పాఠశాలల్లో నపిచేస్తున్న ఉపాధ్యాయులకే ఇవ్వాలి, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఉపాధ్యా యులకు కొర చాలా ఎక్కువగా ఉంది. విద్యార్థుల సంఖ్య మేరకు ఉపాధ్యా యుల పోస్టులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వి ఎస్.భాస్కర్‌నారాయణ, వి.లింగానాయక్, గుత్తి డివిజన్ బాధ్యులు, వెంకట్ రమేష్, బాలమురళీకృష్ణ, ఫణీంద్రనాథ్, ఇతర ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యపానంపై చర్యలు

బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా బహిరం గంగా మద్యపానంపై చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశాల ఉన్నాయి. ఈ సందర్భంగా ఆ యా పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగంగా మద్యాన్ని సేవి స్తున్న వారిని పోలీసులు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఎరువులు,పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

ఎరువు దుకాణాలును తనిఖీచేస్తున్న అధికారులు

ఆత్మకూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ కమీషనర్ ఆదేశాలు మేరకు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్,పి, ఎల్లప్ప ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారులు కలిసి ఆత్మకూరులోని ఎరువు దుకాణాలును అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల యందు ఎరు వులు, పురుగుమందులు నిల్వలు,బిల్లు బుక్కలు ఇన్వాయిస్‌లు,ఫారం ౨0' పలు రికార్డులను పరిశీలించారు.ప్రతి సీజన్లో తనిఖీలు నిర్వహించి,రికార్డుల నిర్వ హణ,ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా దుకాణాదారులకు సూచనలు ఇచ్చారు.ప్రతి దుకాణం నందు ధరల పట్టికను,ఎరువుల నిలువలకు సంబ ంధించిన పట్టికను దుకాణంలో రోజు అప్డేట్ చేయాలని, ఎరువులను, మందులను,విత్తనాలును ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని అధికారులు దుకాణదారులకు తెలియజేశారు.ఎరువులు విక్రయం ఈ పాస్ మెషన్ ద్వారానే జరగాలన్నారు.బిల్లుపై రైతు సంతకం చేయించుకొని, ఖచ్చితంగా రశీదు ఇవ్వాలన్నిరు.ఎరువులు కొరత రాకుండా రైతుకున్న విస్తీ ర్ణం ఆధారంగా రైతులకు కావలసిన ఎరువులు తగిన మోతాదులో మాత్రమే ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు.నిబంధనలును అతిక్రించిన ఎవ్వ రైనా వ్యాపారం చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతుందని,లైసెన్స్‌లు రద్దుచేయడం జరుగుతుందని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి (ఇంఛార్జ్) పి.వెంకటేశ్వర ప్రసాద్,ఎఈఓ సి,సుజిత,స్థానిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రతిపంటను తప్పకుండా నమోదు చేసుకోవాలి

- ఏడిఏ నారాయణనాయక్

రైతులతో మాట్లాడుతున్న ఏడిఏ నారాయణనాయక్

శింగనమల, ఆగస్టు 24 ప్రభాతవార్త

.రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పకుండా సాగు చేసు కోవాలని గుత్తి ఏడిఏ నారాయణ నాయక్ పేర్కొన్నారు. ఆయన బుధవారం మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మతో కలిసి మండల పరిధిలోని వెస్ట్ నర్సా పురం రైతుభరోసా కేంద్రం పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామ పరిధిలో జరుగుతున్న పంట నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ నిర్వహాజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ సిబ్బంది ప్రతి పంటను తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఏ పంట సాగు చేసి ఉంటే ఆ పంటను తప్పకుండా నమోదు చేయాలని విఆర్ఓ, సర్వేయర్ తప్పకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇఓ రామాంజినేయులు, వ్యవసాయ సిబ్బంది, విఆర్ఓలు, సర్వేయర్లు, విఆర్ఏలు పాల్గొన్నారు.

భూపంపిణీలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి

- ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు

.సీనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రాన్ని అందిస్తున్న సాకే ఓబులేసు.

పామిడి, ఆగస్టు 24 ప్రభాతవార్త

8వ విడుత భూపంపిణీలో రాజకీయ జోక్యాన్ని నివారించి నిరుపేదలను అబ్దిదారులుగా గుర్తించాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం చేపట్టనున్న భూపంపిణీలో నిరుపేద, భూమిలేని, అను భవంలో ఉన్నవారిని లబ్దిదారులుగా గుర్తించాలంటూ బుధవారం ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్ యదర్శి సాకే ఓబు లేసు తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిసెంట్ నిజాంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇదివరకు జరిగిన భూపంపిణీలో అవకతవకలు చోటుచేసుకున్నాయని వెంటనే వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విఆర్ఓ, ఆర్ఐ, రాజకీయ, కుల సంఘాల జోక్యాన్ని నివారిస్తూ అసైన్డ్‌మెంట్ కమిటీ నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన నిరుపేదలకు భూపంపిణీ చేపట్టాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్ యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహరం

- ఘనంగా మొహరం వేడుకలు

పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త

కులమాతాలకు అతీతంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మొహర్రం పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. రాప్తాడు మండల కేంద్రంలోని మొహర్రం వేడుకలు చివరి రోజు బుధవారం పెద్ద సెరిగత్తులో సంద ర్భంగా పీర్లను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పీర్ల చావిడిలో పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హిందువులు ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట దప్పుల వద్ద అలావ్ ఆడుడటం భక్తులను ఆకట్టుకుంది. తెల్లవారుజామున మొహరం వేడుకల్లో భాగంగా పీర్ల సవారితో గ్రామ వీధుల్లోకి రాగానే చెక్కర చదింపులు చేయించుకుని భక్తులు దారి పొడువునా నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులు వెండి గొడుగులు చెక్కర, బెల్లం పూల మాలలు పీర్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. పీర్ల పండుగ సంద ర్భంగా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు తరలి వచ్చారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రాఘవరెడ్డి సిబ్బందిని ఏర్పాటు చేసి గట్టి బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

పురాతనమైన దేవాలయం చుట్టూ తవ్వకాలపై నిషేధం విధిస్తూ స్టే ఇచ్చిన హైకోర్టు

స్టే పత్రాలను గ్రామ పెద్దలకు అందజేస్తున్న గోనుగుంట్ల

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

ముదిగుబ్బ మండలం గాండ్లవారిపల్లి వద్ద ఉన్న తెల్ల కొండ రాయుడు స్వామి దేవాలయం కొండ చుట్టూ అర కొలోమీటర్ తవ్వకాలు చేపట్టరాదని హైకోర్టు నిషేధం విధిస్తూ స్టే ఆర్డర్ ఇచ్చిందని గోనుగుంట్ల సూర్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా స్టే పత్రాలను బుధవారం గ్రామ పెద్దలకు అందజేశారు. గతంలో తవ్వకాలు నిలిపివేయాలని పరిసర గ్రామాల ప్

06ATP24.qxd:06ATP24.qxd 25/08/22 11:52 PM Page 1

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

గాండ్లపెంట, ఆగష్టు 24, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మలమీదపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని బనాన్‌చెరువుపల్లి, సామచేనుబైలు, నల్లసానివారి పల్లి, బిఆర్ అంబెద్కర్ కాలనీ మరియు పట్రవాండ్ల పల్లిగ్రామాలలో బుధవారం కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు గజమాలతో, హారతు లతో స్వాగతం పలికారు. అనంతరం పలు గ్రామాలలో ఎమ్మెల్యే గడప గడపకు తిరుగతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం కావాలన్నా అందజేస్తామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిం చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రజలకు వివరించారు. ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కారం అయ్యే వాటిని ప్రభుత్వ అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బనాన్‌చెరువుపల్లి నందు ఊరి మధ్యలో కల బురుజు తొలగించాలని ఎమ్మెల్యే దృష్టికి రాగా ఎంపిడిఓతో మాట్లాడి బురుజు తొలగింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిసి రోడ్డు నిర్మాణాలు గ్రామాలోని కొన్ని వీధులలో మిగిలిపోయాయని వాటిని వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యేను ప్రజలు కోరగా ఇంజనీర్‌తో మాట్లాడి ఎస్టిమేట్ సిద్ధం చేయించి త్వరగా పనులు ప్రారంభించే విధంగా చూడాలని ఆదేశించారు. విధ్యుత్ అంత రాయం ఏర్పడుతున్నదని గమనించిన ఎమ్మెల్యే విధ్యుత్ అధికారులతో మాట్లాడి విధ్యుత్ సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. సామచేనుబైలు నందు ఒక ట్రాన్స్‌ఫార్మర్ నుండి లోడ్ అందడం లేదని అదనంగా ఒక ట్రాన్స్‌ఫార్మర్ పెట్టించాలని ప్రజలు కోరగా విధ్యుత్ అధికారులతో మాట్లాడి తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పా టు చేయాలని ఆదేశిం చారు. అంబెద్కర్ కాలనీ నందు గ్రావెల్‌రోడ్డు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి రాగా ఉపాధి హామీ ద్వారా గ్రావెల్ రోడ్డు పనులు చేపట్టాలని ఎంపి డిఓను ఆదేశించారు.



ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్థులు

పట్రవాం డ్లపల్లి, అంబెద్కర్ కాలనీ వాసులకు మంచి నీటి సమస్యల ఉండేదని, ఆ సమస్యను ఎమ్మెల్యే తీర్చినందుకు రెండు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాతం జగన్ మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, జెడ్పి కోఆప్షన్ ఫయాజ్, వైస్ ఎంపిపి ప్రతా ప్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రవీంద్రనాయక్, సర్పంచ్‌లు చలపతి, ఆంజినేయులు, నాగభూ షణంరెడ్డి, గజ్జల సిద్దారెడ్డి, ఉత్తన్న, యూనస్, ఎంపిటిసిలు మహ్మద్ ఇక్బాల్, గోవిందనాయక్, ఆర్‌బికే చైర్మెన్ శంకర్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు ఎన్‌పి హైదర్‌వలి, గ్రామ కన్వీనర్ వెం కటశివారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, కాకర్ల రవీంద్రారెడ్డి, జయప్రసాద్, గజ్జల రవీంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమానుల్లా, మాజీ డైరెక్టర్ నరసింహులు, స్కూల్ కమిటీచైర్మెన్ హరిప్రసాద్‌రెడ్డి, గజ్జల లోకేశ్వర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, ఎస్సి,ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్, కృష్ణారెడ్డి, రాజన్న, శ్రీరాములు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన గ్రీవెన్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు ఉంచకుండా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

శింగనమల, ఆగస్టు 24 ప్రభాతవార్త

.ప్రతి సచివాలయానికి వచ్చే స్పందన గ్రీవెన్స్‌ను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టర్ నాగలక్ష్మి సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ సచివాలయానికి రెవెన్యూ గ్రీవెన్స్ ఎఉక్కవగా వచ్చాయని ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన గ్రీవెన్స్‌ను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ గ్రీవెన్స్ లో 13 రాగా అందులో ఇప్పటికే 10 పరిష్కరించగా మరో మూడు గ్రీవెన్స్ కూడా వెంటనే పరిష్కరించేలా అధికారులు దృషజ్ట సారించాలన్నారు. మ్యూటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిష్క రించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు బయో మెట్రిక్ నమోదును ఆలస్య ంగా చేస్తున్నారని, అలా కాకుండా ఉదయం 10 గంటల్లోపు ఉద్యోగు లు అటెండెన్స్ నమోదు చేయాలన్నారు. స్రచివాలయం పరిధిలో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ లబ్దిని అందిం చాలన్నారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకానికి సంబంధించి అర్హులకు లబ్ది చేకూర్చాలని తెలిపారు. సచివాలయ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేయా లని, విద్యార్థుల అటెండెన్స్ తక్కువగా ఉంటే ఆన్‌లైన్ యాప్‌లో అటెండెన్స్ నమోదు చేయాలని, విద్యార్థులంతా పాఠశాలలకు వచ్చేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఎంత మంది భోజనం చేస్తున్నారో తెలియజేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, మండల ప్రత్యేక అధికారి ఉమాశంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మనం జగనన్న వెంట ఉంటే మనకి ఏ కష్టాలు ఉండవు..ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం ఆగష్టు 24 ప్రభాతవార్త

కష్ట కాలంలో మనల్ని జగనన్న ఎలా ఆదుకున్నాడో గుర్తుచేసుకోండి అందుకే మనం జగనన్న వెంట ఉంటే మనకి ఏ కష్టాలు రావని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పొడరాళ్ళ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు గ్రామంలో ఇంటింకి తిరుగుతూ గత ప్రభుత ్వంలో ఎవరైన పథకాలగురించి ప్రజల కు తెలియజేసి ఇండ్లవద్దకే వచ్చి అందించినారా, జగనన్న ప్రభుత్వంలో పథకాలు వారం రోజు ముందే ఫోన్‌లో మెజేజ్ పంపించి ప్రజలను అలర్ట్ చేస్తున్నరు. అప్పటికీ పథకాలు తీసుకోక పోతే ఒకటి, రెండు రోజులు గడువు ఇస్తున్నారు. తీసుకొనేవరకు వెంట పడుచున్నారు. అదీ జగనన్నకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి. కొత్తవారికి ప్రతి 6 నెలలకు ఒక్కసారి అవకాశం కల్పిస్తున్నారు. ఇది జగనన్న గొప్పతనం గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి సునీత, జడ్పిటిసీ నీలం భాస్కర్, సర్పం చు ఎర్రిస్వామి, మండల కన్వీనర్ నరేష్, కొత్తపల్లి నాగిరెడ్డి, బుల్లే నారాయణ స్వామి, వైస్ ఎంపిపి రామ్‌గోపాల్, సిఎం వెంకటేష్, తో పాటు వివిదశాఖల అదికారులు పలువురు నాయ కులు కార్యకర్తలు తదితి రులు పాల్గొన్నారు.

పథకాలగురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

భోజన నాణ్యతను తెలుసుకుంటున్న కలెక్టర్ నాగలక్ష్మి

వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

తాడిపత్రిరూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశిం చారు. బుధవారం తాడిపత్రి మండలంలోని పెద్దపొలమడ గ్రా మంలో వున్న జెడ్‌పిహెచ్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనాన్ని రుచి చూశా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలని, మెనూ ప్రకారం భోజ నం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భోజనంతో పాటు కోడిగుడ్డు కూడా అందిం చాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో భోజనం ఎలా వుందని, నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచిగా వుంటుందని, కోడిగుడ్డు ఇస్తున్నారని విద్యార్థులు తెలియచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలో నాడు - నేడు కింద చేపట్టిన పనులను పరిశీ లించారు. వివిధ రకాల మరమ్మతులు చేపట్టాలన్నారు. మరుగు దొడ్లను పరి శుభ్రంగా వుంచాలని సూచించారు. తరువాత సైన్స్ ల్యాబ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఓ మధుసూ దన్, ఎంఇఒ నాగరాజు, తహశీల్దార్ మునివేలు, ఎంపిడిఒ రంగారావు, సర్ప ంచు శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీయం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఆలయాలకు పుర్వవైభం

- దేవాదాయ శాఖ, ధర్మాదాయశాఖ కార్యాలయ నిర్మాణానికి భూమిలో ఎమ్మెల్యే

రాప్తాడు, ఆగస్టు 24 (ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పురాతన ఆలయాలను గ్రామీణ ప్రాంతాలలో గుడులకు కూడా దూప దీప నైనైద్యాల కోసం నిధులు కేటాయిస్తూ వాటికి పుర్వవైభం తీసుకోస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండల కేంద్రంలోని దేవాదా ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండోమెంట్ కార్యాల భవన నిర్మాణానికి రూ. 50 లక్షల రూపాయల నిధులతో కేటాయిం చినట్లు తెలిపారు. ఐదారు నెలల్లో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుం టామన్నారు. టీటీడీకి అనుబంధంగా ధార్మిక సంఘాలను ఏర్పాటు చేసి హిందూ మత పరిరక్షణకు ప్రభు త్వం చర్యలు తీసుకుంటోంద ్నారు. రాప్తాడు నియోజక వర్గ ంలోని బోగినే పల్లి చెన్నకేశవ స్వామి పురా నత ఆలయానికి రూ.72 లక్షలు కేటాయించామన్నారు. అలాగే రాప్తాడు పండమేరు వెంకట రమణస్వామి ఆల యానికి కోటి 25 లక్షలు నిధు లు ప్రభుత్వం కేటాయించిం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎంపీపీలు, జెడ్పి టిసిలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

ఏ రైతుకు అన్యాయం జరగకూడదు - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, ఆగస్టు 24 (ప్రభాతవార్త)

పంట ఆన్‌లైన్ నమోదు (ఈ క్రాఫ్ బుకింగ్)లో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని చెన్నెకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల అధికారులు, వ్యవసాయ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు, చెన్నేకొత్తపల్లిలో సమా వేశం నిర్వహించారు. అలాగే రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ల, వీఆర్‌ఓల, ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్మే హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని.. అలాగే వ్యవసా యశాఖకు సంబంధించిన అసి స్టెంట్లు, వీఆర్‌ఓలు తప్పని స రిగా ఫీల్డ్‌కు వెళ్లి పంటలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమో దు చేయాలన్నారు. కూర్చోని చేస్తామని కుంటి సాకులు చెబితే కుదరదని హెచ్చరించారు. అధి కారులు పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండా లని ఎమ్మెల్యే సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

పేదలకు ఇచ్చిన కోర్టు నోటీసులు ఉపసంహరించుకుంటాం

- మేయర్, అడిషనల్ కమిషనర్

నిరసన తెలియజేస్తున్న కార్మిక సంఘాల నేతలు

మేయర్‌తో మాట్లాడుతున్న కార్మికులు

అనంతపురం అర్బన్, అర్బన్ 24 ప్రభాతవార్త

.సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర ంయలో మున్సిపల్ ఆఫీసు దగ్గర జరిగిన ధర్నాలో పన్నులు వసూలు చేయడం కోసం పేదలకు ఇచ్చిన కోర్టు నోటీసులను ఉపసంహరించుకుంటామని నగర మేయర్ మహ్మద్ వసీం, అదే విధంగా అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించుకోవడం జరిగింది.

అంతకు ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి సీపీఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఎప్పుడూ లేని విధంగా పన్ను వసూళ్ల కోసం పేదలను ఇబ్బందికి గురి చేసే విధంగాకోర్టు నోటీసులు ఇవ్వ డం దుర్మార్గమని తెలిపారు. ధనవంతులకు ఒక విధంగా పేదలకు ఒక విధం గా ప్రవర్తించడం అధికారులకు తగదని హితవు పలికారు. ఈ సమస్య లన్నింటి మీద అధికారులు సానుకూలంగా స్పందించడంతో ధరా ్న కార్యక్ర మాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, నగర నాయకులు వలి, ప్రకాష్, రాజు, ప్రసాద్, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

- డిఐజి రవి ప్రకాష్

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డిఐజి రవిప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం, మండల కేంద్ర మైన చెన్నేకొ త్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. గతంలో చెన్నేకొ త్తపల్లి రామగిరి, కనగానపల్లి ప్రాంత ఫ్యా క్షన్‌గా పేరు గడించిందని, నివురు గప్పిన నిప్పులా ఫ్యాక్షన్ ఉందని, దీనికి తోడు రాజకీయం కూడా వేడిగా ఉండటంతో పోలీసు అధికారులు ఫ్యాక్షన్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌లో హోంగార్డు నుంచి డిఎస్పీ స్థాయి వరకు ఏ విధంగా పనిచే యాలి..? నేరాల ను ఎలా తగ్గించాలి, శాంతి భద్రతలను పరిశీలిం చేందుకు తాను చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు రావడం జరిగిందన్నారు.

డిఐజి రవి ప్రకాష్‌కు స్వాగతం పలుకుతున్న సికెపల్లి పోలీసులు

మాట్లాడుతున్న డిఐజి రవిప్రకాష్

రెవెన్యూ యాక్టివిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్

పెనుకొండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

.రెవెన్యూ యాక్టివిటీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పురోగతి చూపించాలని జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్ ఆదేశించారు. పెనుకొండ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భవన విజయ సమావేశ మందిరంలో రెవె న్యూ డివిజన్ స్థాయిలో రెవెన్యూకి సంబంధించిన పలు అంశా లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీ సర్వే మ్యూటేషన్లు ఎలా చేయాలి, సాధారణ మ్యూటేషన్లు, ఇతర యాక్టివిటీలు,జాతీయ రహదా రులకు, ఇరిగేషన్‌కి సంబంధించి భూ సేకరణ, తదితర అం శాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నవీన్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ అధికారి రామకృష్ణన్, డివిజన్‌లోని అన్ని మండలాల తహ శీల్దార్లు, సర్వేయర్లు, ఉప తహశీల్దార్లు, మున్సి పల్ కమిషనర్లు, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్

కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అధికారులు, సిబ్బంది

పాలసముద్రం వద్ద కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు భూ పరిశీలన

- గోరంట్లలోని క్రెడ్స్‌స్కూల్‌లో తాత్కాలిక వసతులు

గోరంట్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం వద్ద కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకై బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ చేతన్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పాలసముద్రం గ్రామ సమీపంలోని సర్వేనెంబర్ 130 -1లో 4.62 ఎకరాలు, అలాగే 131-బిలో 5.38 ఎకరాల భూమిని అధికారులు పరిశీలించారు. అయితే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసే వరకు పట్టణ సమీపంలోని క్రెడ్స్ స్కూల్‌లో తాత్కాలిక వసతులు ఏర్పాటు అయ్యే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ రంగనాయకులు, తదితరులు వున్నారు.

భూమిని పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్

కార్పొరేషన్ అనుమతితోనే టవర్‌క్లాక్ కూల్చివేత చర్యలు - బళ్లారి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, ఆగస్టు24, ప్రభాతవార్త ; రాయలసర్కిల్‌లో టవర్ క్లాక్‌ను కూల్చివేసిన ఘటనపై కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్‌లు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మహానగరపాలికె అనుమతితోనే టవర్ క్లాక్‌ను కూల్చివేసినట్లు స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. రాయలసర్కిల్‌లో బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన జూలై 6వ తేదీన జరిగిన మహానగరపాలికె సర్వసభ్య సభలో అజెండాలో పేర్కొన్న విధంగా రరావు సంఖ్య 58లో నూతన క్లాక్ టవర్ నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా సదరు స్థలంలో ఉన్న పాత క్లాక్ టవర్‌ను కూల్చి వేసేందుకు ఎటువంటి అడ్డంకులులేవని, ఇందుకు సర్వసభ్యుల ఆమోదం లభించిందని పేర్కొన్నారు. మేయర్ రాజేశ్వరి కూడా ఆరోజు జరిగిన ఆమోదం ప్రతిలో సంతకం చేశారని తెలిపిన ఆయన, అందుకు సంబంధించి న అనుమతి పత్రాన్ని మీడియా ముందు ప్రదర్శించారు. కాంగ్రెస్ పాలికె సభ్యులు ఇంకెందుకు ప్రతిఘటనలు చేస్తారని, నగరాన్ని మరింత సుందరీక ్రణ చేసే ఉద్దేశ్యంతో నూతన టవర్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు, ప్రతి ఘటనలు, ధర్నాలు చేస్తుంటే మీరు అభివృద్ధికి వ్యతిరేకులే కదా అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఈ సందర్భంలో బీజేపీకి చెందిన కార్పొరే టర్‌లు ఇబ్రహీంబాబు, శ్రీనివాస్ మోత్కర్, నాయకులు ఎస్.మల్లన్నగౌడ, ఎస్.మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి